నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | సెప్టెంబర్, 24 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-నస్పూర్



సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఆర్పీ-3గనిలో సంతకాల సేకరణ కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాక్‌లను సంస్థకే కేటాయించాలని, వాటిని వేలాన్ని రద్దు చేయాలని సంతకాల సేకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి ప్రకాష్, నస్పూర్ కార్యదర్శి మిడివెల్లి రాజు, మంచిర్యాల టౌన్ కార్యదర్శి ప్రేమ్ కుమార్, నస్పూర్ సభ్యులు పాయిరాల రాములు పాల్గొన్నారు.

కోమటిచేనులో పంటల పరిశీలన

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కోమటిచేను గ్రామంలో పత్తి పంటను క్షేత్ర సందర్శనలో భాగంగా సోమవారం మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ సందర్శించారు. ప్రస్తుతం పత్తి పంట కాయ దశలో ఉండగా ప్రస్తుతం పత్తి పంట సాగులో తీసుకోవాలిసిన జాగ్రతలపై రైతులకు సూచనలు చేశారు. అలాగే సూక్ష్మ ధాతు పోషకాల లోపల నివారణకు ఫార్ములా 6 లేదా బొరన్, మెగ్నీషియం వంటి పోషకాలను పిచికారి చేయాలని రైతులకు వివరించారు.



ఎఫ్‌టీఎల్ పరిధిలోని పట్టాదారులకు త్వరలో నోటీసులు

నవతెలంగాణ- లక్షెట్టిపేట

లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల పెద్ద చెరువులో ఆక్రమణకు గురైన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల పట్టాదారులకు త్వరలోనే నోటీసులు జారీ అవుతాయని ఇరిగేషన్ ఏఈ గౌతమ్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఈ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 13 జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు చెరువు ఆక్రమణలపై అందిన ఫిర్యాదుల మేరకు ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించాలని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు ఆదేశాలిచ్చారన్నారు. ఈ నెల 21 న ఇరిగేషన్ శాఖ నుంచి తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు ఎఫ్ టీ ఎల్ పరిధిలోకి వస్తున్నటువంటి పలు సర్వే నంబర్స్ పట్టాదారులకు నోటీసులు జారీ చేయాలని లేఖలో కోరడం జరిగిందన్నారు. ఇరిగేషన్ శాఖ గుర్తించి నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

లాభాల వాటాపై నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

నవతెలంగాణ-కాసిపేట



మందమర్రి ఏరియా కాసిపేట 1వ గని, కాసిపేట 2 ఇంక్లైన్ గనులపై లాభాల వాటాపై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఫిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి ఆదేశాల మేరకు అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సారంగపాణి ఆధ్వర్యంలో కాసిపేట 2 గని పై వాస్తవ లాభాలపై 33 శాతం కార్మికులకు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం మరో సారి పున్హపరిశీలన చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ కార్మికులు అందరూ ఏకమయ్యే సమయం వచ్చిందని, పోయిన ఏడాది రూ.2207 కోట్ల వాస్తవ లాభాలు ప్రకటించిన కేసిఆర్, రూ.709 కోట్ల రూపాయలు కార్మికులకు 32 శాతం ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం, ఇటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లేకుంటే కార్మికులకు న్యాయం జరిగేలా లేదన్నారు. ఇప్పటికైన వాస్తవ లాభాల్లో కార్మికులకు వాటా ఇవ్వకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో పోషం, వెంకటేష్, యాదగిరి, సింగలి కష్ణ, వెంకటేష్, ఉదయ్, తిరుపతి, తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

25న మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 25వ తేదీన మంచిర్యాల పట్టణంలోని పోలీస్టేషన్ సమీపంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి ఉప కార్యాలయం (డ్వాక్రా భవనం) నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీల ఏజెన్సీలు, సంస్థల ద్వారా అర్హత గల ప్రతి అభ్యర్థికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విప్రో, ఆక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్ర, మెడి ప్లస్, ముత్తూట్ ఫినాన్స్, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్, జీనియస్ కన్సల్టెన్సీ, 3జి హెచ్.ఆర్. రిక్రూటర్, ఎన్.ఎ.సి. సంస్థల ద్వారా హైదరాబాద్లో, వి.ఎల్.ఆర్. ఫెర్టిలైజర్, మన ఇల్లు ఆన్లైన్ సంస్థల ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల అర్హత, వయస్సు, ఆయా సంస్థలలో ఉన్న పోస్టుల ఖాళీలకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు తమ రెస్యూమ్, బయోడేటా, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, ఆధార్ కార్డుతో పాటు విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్సులతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగులపై ఉంది



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగులపై ఆధారపడి ఉందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కారుణ్య నియామకాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో నియామకం పొందిన 34 మంది యువతీ-యువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందని అన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు సర్ఫేస్ లో లైట్ జాబ్ కోసం ప్రయత్నం చేయకుండా, గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలని అన్నారు. అలాగే తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, క్రమశిక్షణతో ఉద్యోగం చేసుకోవాలని, సింగరేణిని లాభాల బాటలో తీసుకురావడానికి కషి చేయాలని అన్నారు. ఈ రోజు వరకు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో 3470 కారుణ్య నియామక పత్రాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం(ప) పి.అరవిందరావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్,సీనియర్ పీఓ కాంతారావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. సోమవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌లను బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిందన్నారు. అంతకుముందు కార్మికులకు ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి హక్కులను కాలరాస్తూ, విదేశీ,స్వదేశీ పెట్టుబడుదారులకు, యాజమానులకు అనుకూలంగా చట్టాలను కట్టబెట్టే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. ఎనిమిది గంటల పని దినాలను అమలు చేసుకునేందుకు పెద్ద ఎత్తున బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగర్, సుధాకర్, విలాస్, కాంతమ్మ, సత్తక్క, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

పౌష్టికరమైన ఆహారం, నాణ్యమైన విద్య అందించాలి

● ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్



నవతెలంగాణ-జైపూర్

కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం, నాణ్యమైన విద్య అందించాలని స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ సూచించారు. ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి సోమవారం స్థానిక కేజీబీవీ పాఠశాలను సంధర్శించారు. తరగతి గదులను సందర్శించి విద్యాభ్యాసం కొనసాగుతున్న తీరును పరిశీలించారు. తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణ, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులతో పాఠశాల పరిసరాల్లో గల పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, చేజీబీవీ ఎస్ఓ ఫణిబాల, సిబ్బంది ఉన్నారు...

నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని సోమగూడెం, చొప్పరపల్లి, కాసిపేట, కోమటిచేను గ్రామాల్లో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేపట్టారు. గంజాయి కేసుల్లో ఉన్న పాత నేరస్తులను, గంజాయి సేవించే వారిని లక్ష్యంగా చేసుకొని నార్కోటిక్ డాగ్‌తో వారి ఇండ్లలో, పరిసర ప్రాంతాలలో అదే విధంగా గంజాయి సేవించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అటువంటి ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్థులతో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడి వారి ప్రస్తుత జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు.

ప్రభుత్వ భూములు కాజేస్తే ఊరుకునేది లేదు

● ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-మంచిర్యాల



నియోజకవర్గంలో గల ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన, భూములు కబ్జాకు ప్రయత్నం చేసిన ఊరుకునేది లేదని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సొంత లాభల కోసమే మంచిర్యాలలోని గోదావరి ఒడ్డున మాత శిశు ఆస్పత్రిని నిర్మాణం చేపట్టారన్నారు. 4 సంవత్సరాలుగా వరదలు వచ్చినప్పుడల్లా దాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించడం జరుగుతుందన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో కార్పొరేట్ స్థాయిలో 650 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మాణం చేపడతామన్నారు. వర్షాకాలం వచ్చే వరదల నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి వరద ముంపు రాకుండా కర కట్టల నిర్మాణం చెపడుతామన్నారు. వేసవి కాలంలో ట్యాంకర్‌ల అవసరం లేకుండా మంచినీటి సమస్య ను తీర్చమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నాయకులు ప్రభుత్వ భూములను యద్దెచ్చగా కబ్జాలు చేశారని ఇప్పుడు ప్రయచిత్తమ్ అనుభవిస్తారని తెలిపారు. వ్యక్తి గతంగా తనకు ఎవరు శత్రువులు లేరని చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో ఎటువంటి అసంఘీక కార్య కలపాలు నిర్వహించిన, భూ కబ్జాలకు తెగ బడిన సహించేది లేదన్నారు. గతంలో ఇచ్చిన నోటీసుల ఆధారంగనే అక్రమ నిర్మాణాలు, భూ కబ్జాలపై సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అక్రమార్కులకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. దండేపెల్లిలో హరి నాయక్, లక్షెట్టిపేట్‌లో ముత్తే సత్తయ్య అనే నాయకులు భూ అక్రమణలకు పాల్పడ్డారని అభియోగించారు. తాను ప్రజల పక్షాన ఉంటానని తప్పు పనులు చేసే వారికీ ప్రేమ్ సాగర్ రావు మద్దతు ఇవ్వరని స్పష్టం చేశారు. పట్టణ వాసులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురు కాకుండా చూసే క్రమంలో కొన్ని కఠిన నియమాలు తీసుకోవాల్సి వస్తుందని, పట్టణంలో గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా పోలీస్ శాఖ కు ఆదేశాలు అందించినట్లు తెలిపారు. రాత్రి వేలల్లో యువకులు బయట తిరగోద్దని సూచించారు. సమావేశంలో లక్షట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, ఆరిఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, కౌన్సిలర్‌లు బానేష్, చంద్ర శేఖర్‌లు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అక్రమంగా తరలించినా..నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై వనజారెడ్డి హెచ్చరించారు. ఇందారం గ్రామ పంచాయతీ ఖాసీంపల్లి శివారుల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక దంపును సోమవారం గుర్తించారు. ఇక్కడ నిల్వ చేసిన సుమారు 53 ట్రాక్టర్ల లోడ్ ఇసుకను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసిన వారు ఎవరైనా సరే ఇలాంటి చర్యలు పాల్పడితే సహించేది లేదని పేర్కొన్నారు. పదే పదే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల నిఘా ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

వృద్ధురాలికి సఖి కేంద్రం ద్వారా ఆశ్రయం

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని మందమర్రి మండలం శ్రీపతినగర్‌కు చెందిన రుద్రారపు లక్ష్మిని సఖి కేంద్రం ద్వారా శ్రీసాయి దృష్టి వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రయం కల్పించడం జరిగిందని ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రారపు లక్ష్మికి ముగ్గురు కూతుర్లు ఉన్నారని, భర్త మరణించాడని, ఈ క్రమంలో తన పోషణ పిల్లలు సక్రమంగా చూడకపోవడంతో ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సఖి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ ఎండి.ఫర్హానాబేగం, జూనియర్ అసిస్టెంట్ రవికాంత్, సి.ఎ. శ్రీలత సఖి వాహనంలో తీసుకువెళ్ళి శ్రీసాయి దృష్టి వృద్ధాశ్రయంలో ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు.

తాగు నీటి సహాయకులకు శిక్షణ



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండల పరిషత్ కార్యాలయలంలో సోమవారం మిషన్ భగీరథ ఇంట్రా విభాగంలో గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న తాగు నీటి సహాయకులు (ఎంపీడబ్ల్యూ)లకు తాగునీరుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మహమ్మద్ జాఫర్ తాగునీరు పైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రతన్ కుమార్, ఎఈఈ అచ్యుత్, సీనియర్ సహాయకులు ఏ.లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ



● ఎస్టీపీపీ ఈడీ ఎన్‌వీ రాజశేఖర్ రావు

నవతెలంగాణ-జైపూర్

పర్యావరణ సమతుల్యత తప్పితే మానవాళి మనుగడకు ఇబ్బంది ఎదురవుతుందని జైపూర్ ఎస్టీపీపీ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎన్‌వీ రాజశేఖర రావు అన్నారు. 4.0 ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం అధికారులతో కలిసి ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్పోరేట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జీఎం జక్కం రమేష్‌తో కలిసి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నప్పుడు అతివృష్టి లేదా అనావృష్టి ఏర్పడుతుందని, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఎదురవుతాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల సింగరేణి బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు. ఏట మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగిస్తున్నామని గుర్తు చేశారు. ఈ విషయంలో సింగరేణి సీఎండీ ఎస్ బలరామ్ కృషి చాలా ఉంటుందని తెలిపారు. ఎస్టీపీపీ పరిసరాల్లో కూడా ఏట మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ఆఫ్ ఓఅండ్ఎం జేఎస్ సింగ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓ ఏఐ ప్రసిడెంట్ సుముద్రాల శ్రీనివాస్, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఈఅండ్ఎం మదన్ మోహన్, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఎస్ఓటూ ఈడీ ప్రభాకర్, పీఎంపీఎల్ ప్లాంట్ అఖిల్ కపూర్ పాల్గొన్నారు.

25న అగ్నివీర్ వాయు పథకంపై అవగాహన

నవతెలంగాణ-నస్పూర్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్ వాయు పథకంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెప్టెంబర్ 25వ తేదీన ఉదయం 10 గం.లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కటుకం అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వాయుసేన అధికారులు పాల్గొని విద్యార్థులకు, యువతకు, భారత వాయుసేనలో చేరాలనుకునే ఔత్సాహిక అభ్యర్థులకు పథకం వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి

జన్నారం : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలని ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ కమ్మల విజయ ధర్మ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తు అందించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ చెరువు శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాయకుల సహకారంతో పంచాయితీ అభివృద్ధి

నవతెలంగాణ-తాండూర్

స్థానిక నాయకుల ప్రోత్సాహంతో పంచాయితీ సిబ్బంది సహకారంతో తాండూరు పంచాయతీలో ప్రగతి పనులను చేపడుతున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తాండూరు పంచాయతీలోని బ్రాహ్మణవాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మురికి కాలువల నిర్వహణం చెత్త సేకరణ వంటి కార్యక్రమాలు వార్డుల వారిగా నిర్వహిస్తున్నామన్నారు. తాండూర్ పంచాయతీ ప్రజలు పారిశుధ్యం విషయంలో ఎలాంటి అసౌకర్యం కలిగిన నేరుగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి దివాకర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ ఈషా, సిరంగి శంకర్, దత్తాత్రేయ రావు, గాంధీ సాల్వాజీ ఉమారాణి ఆలయ కమిటీ చైర్మన్ రాంచందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరికుంట చెరువు భూమిపై సంయుక్త సర్వే

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల కుమ్మరికుంట చెరువు భూమిపై సంబంధిత శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో చెరువులోకి వరదనీరు చేరి సమీపంలోని వివిధ వార్డులలోకి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నీటి పారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. జోన్ పరిధిని విచారించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జైనూర్ ఘటన విషయాలు సీఎం దృష్టికి

నవతెలంగాణ- ఆదిలాబాద్ టౌన్



జైనూర్ ఘటనకు సంబంధించి రెండు రోజుల పాటు ఉట్నూర్ మండల కేంద్రంలోని కుమురంభీం కాంప్లెక్స్‌లో రాయిసెంటర్ల సార్మేడీలు, రాజ్‌గోండ్ సేవా సమితి సభ్యులు, ఆదివాసీ సంఘాల నాయకులతో జరిపిన చర్చల సారాంశాన్ని మంత్రి సీతక్క, ఖానాపూర్ వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం హైదరాబాదులో సీఎంను కలిసిన మంత్రి, ఎమ్మెల్యే సార్మేడీలు, ఆదివాసీ సంఘాల నాయకులు చెప్పిన విషయాలు, ఆదివాసీల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. వారం రోజుల్లోగా రాయిసెంటర్ పెద్దలు, జాతి ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటుచేస్తామని హామీనిచ్చినట్లు మంత్రి, ఎమ్మెల్యే తెలిపారు. వారి వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లోకేశ్వరం



మండలంలోని ఎడ్దూర్ - పొట్పెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పటేల్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ గ్రామానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన శ్రీమాన్ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోజన్న, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దిగంబర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బీఆర్ఎస్ యువ నాయకులు అనిల్, అశోక్,దివాకర్, అర్ష ముత్యం, నాయకులు పాల్గొన్నారు.

మెట్ల మీద నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నేరడిగొండ

మెట్ల మీద నుండి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది, ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని భోగి అశోక్ (38) కూలి పనులు చేసుకుని జీవనాన్ని కొనసాగిస్తుంటారు, ఆదివారం రోజున రాత్రి 9 గంటల సమయంలో మద్యం మత్తులో తన ఇంటి మెట్ల పైనుండి జారి పడిపోగా తలపై ముఖంపై బలమైన గాయాలై రక్తస్రావం జరగడంతో వెంటనే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో తరలించగా మార్గమద్యలోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తల్లి బోగి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థినీని అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-ఖానాపూర్

హాస్టల్‌లో ఉండి చదువుకోవడం ఇష్టం లేని ఐదో తరగతి చదువుతున్న నిక్షిత్ అనే విద్యార్థి ఇంటిమీద బెంగతో ఆదివారం రాత్రి సమయంలో హాస్టల్ నుండి ఎవరికీ తెలియకుండా తప్పించుకొని పారిపోయాడు. తర్వాత ఎటు వెళ్లాలో తెలియక ఏడుస్తున్న ఆ బాలుడిని అక్కడే ఉన్న ఒక వ్యక్తి చూసి డయల్ 100కి చేయగా కాల్ చేశాడు. కాల్ అందుకున్న బ్లూ కోట్ సిబ్బంది సుధీర్ కుమార్, సంతోష్‌లు వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఆ బాలుడి పేరు నిక్షిత్ అని 5వ ఖానాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపులే హాస్టల్‌లో ఉండి ఐదో తరగతి చదువుకుంటున్నాడని తెలిపాడు. కాగా హాస్టల్ లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక, ఇంటిమీద బెంగతో హాస్టల్ నుండి తప్పించుకున్నానని బాలుడు తెలపడంతో ధైర్యం చెప్పి మళ్ళీ హాస్టల్‌కి తీసుకు వెళ్లి సిబ్బందికి అప్పచెప్పారు. కాగా డయల్ 100కు ఫోన్ చేయగానే స్పందించిన పోలీసులను జిల్లా ఎస్పీ, ఖానాపూర్ సీఐ సైదరావు అభినందించారు.

హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ- నేరడిగొండ

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ టీ హోటల్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేకు హోటల్ యజమాని శివరాత్రి రాజు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ పెంట రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పండరి, సురేందర్, సుజీల్, శేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అతిథి భోజనం ఏర్పాటు

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న స్నేహితుడు సందీప్ జ్ఞాపకార్థం విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని అకాల మరణం చెందిన పూర్వ విద్యార్థి సందీప్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్నేహితుని జ్ఞాపకార్థం పాఠశాలను మర్చిపోకుండా విద్యార్థులకు ఈ అతిథి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక సందర్భముగా పాఠశాలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, శ్రీనివాస్, మహేందర్, వెంకన్న, మనోహర్, గంభీర్, వీరేష్, సంజీవ్, సంతోష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జిల్లాలో హైడ్రాను అమలు చేయాలి



నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

హైదరాబాద్ తరహాలో ఆదిలాబాద్ జిల్లాలో కూడా హైడ్రా ను అమలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకచొరవ తీసుకోవాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో కబ్జాకు గురైన చెరువులను, నాలాలను, కుంటలకు రక్షణ కల్పించడంతో పాటు కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లను తక్షణమే తొలగించే విధంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసి జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్న కుమర్, జిల్లా కార్యదర్శి తార రవికుమార్ మాదిగ, జిల్లా నాయకులు అర్గాంగి శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.

హిందీ దినోత్సవం పోటీల్లో జిల్లాస్థాయి విజేతలు వీరే

నవతెలంగాణ- ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో హిందీ దినోత్సవ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారి వివరాలను హిందీ భాష సేవా సమితి అధ్యక్షులు సుకుమార్ పెట్కులే విడుదల చేశారు. ఇందులో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లతో పాటు బహుమతులను టీచర్స్ కాలనీలోని పూలే విశ్రాంతి భవనంలో ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల తర్వాత 9182726300 లేదా 9440527721కి సంప్రదించి సంబంధిత ఉపాధ్యాయులు తీసుకొని మీ పాఠశాలలో విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హిందీ భాషా సేవా సమితి సభ్యులు,ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సాంబన్న, సంయుక్త కార్యదర్శి జావిద్ అలీ ఉన్నారు.

బాలికలకు రక్త నమూనా పరీక్షలు

నవతెలంగాణ- నేరడిగొండ

మండలంలోని లఖంపూర్ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పోషక మిత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. 190 బాలికల రక్త నమూనాను సేకరించి సీబీపీ పరీక్షలు నిర్వహించేందుకు అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి రక్త నమునాలను పంపించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ పవార్ రవీందర్, ఎంఎల్‌హెచ్‌పీ వైష్ణవి, హెచ్ఏ శ్రీనివాస్‌రెడ్డి, టెక్నీషియన్ సూర్యకళ, స్టాఫ్ నర్సు సేవంత పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ నారాయణ డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త బ్లాక్ డే నిరసన పిలుపులో భాగంగా సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ప్లకార్డులతో నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పూర్వం నుండి భారతదేశ కార్మిక వర్గం అనేక పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మారుస్తూ కార్మిక హక్కులను కాల రాసిందన్నారు. సంఘం పెట్టుకునే హక్కును జీతాల పెంపుదల కోసం బేరసారాల హక్కును సమ్మె హక్కును దూరం చేసిందన్నారు. అనేక ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేస్తూ కార్మికులను వెట్టి చాకిరి చేసే బానిసలుగా మార్చేసిందన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో కట్టబెడుతూ స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నదన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కార్మిక ప్రజాకర్షక సంఘాలను ఐక్యం చేసి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు పండుగ పొచ్చన్న, ఆర్ సురేందర్, దర్శనాల నగేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు నర్సింగ్, సుభాష్, శేషరావు, కార్మిక సంఘాల నాయకులు రమాకాంత్, వెంకట్, అంకుష్, సంతోష్, పొచ్చన్న, విశ్వనాథ్, గణేష్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ఎదుట...

కేంద్ర ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాల కారణంగా కార్మికులకు కనీస రక్షణ కరువై హక్కులు హరించబడుతాయని ఎస్.డబ్ల్యూఎఫ్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆర్టీసీ డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై సాధించుకున్న 29 చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా 4 కోడ్ లుగా సవరించి కుదించారన్నారు. కార్యక్రమంలో ఏఎస్.డబ్ల్యు.ఎఫ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపెల్లి భీమ్‌రావ్, రీజియన్ అధ్యక్షులు భీమ్‌రావ్, డిపో కార్యదర్శి యం.ఆశన్న, దత్తు, రమేష్, వెంకటీ, రవి, ఆశన్న పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సిగ్గుచేటని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భామన్ జగన్ అన్నారు. సోమవారం ఏఐటీయూసీ, టీయూసీఐ ఆధ్వర్యంలో బ్లాక్ డేలో భాగంగా నిరసన తెలిపారు. తెలంగాణ చౌక్‌లో నల్ల జెండాలను పట్టుకొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉమ్రే నితిన్, టీయూసీఐ జిల్లా నాయకులు రాజు, మారుతీ, బిటిసి పట్టణ అధ్యక్షకార్యదర్శులు టాక్రె మహేందర్, ఉయికె రమేష్, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముజీబ్, రిమ్స్ బ్రాంచ్ కార్యదర్శి. ఖాసీం, నాయకులు సైఫ్ ఖాన్ పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి

- కలెక్టరేట్ ఎదుట విద్యార్థులతో ఏబీవీపీ నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఐటీఐ కళాశాలలో అధ్యాపకులు లేక విద్యార్థులకు బోధనలు జరగడం లేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ అన్నారు. సోమవారం కళాశాల విద్యార్థులు ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధ్యాపకులు, వసతులు లేక పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అక్షయ్ మాట్లాడుతూ ఐటీఐ కళాశాలలో విద్య సంవత్సరం ప్రారంభం నుంచి అధ్యాపకులు లేక బోధనలు సక్రమంగా జరగడం లేదని ఏబీవీపీ కన్వీనర్ అక్షయ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులను నియమించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యరంగ సమస్యలపై శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. గత వారం రోజుల నుంచి తరగతులు జరగడం లేదని విద్యార్థులు ఆరోపించారు. త్వరలోనే ఐటీఐ కళాశాలలో అధ్యాపకుల భర్తీతో పాటు విద్య రంగ సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాభవన్ ను ముట్టిడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నిఖిల్, కార్తిక్, ఆదిత్య, మహిళ కార్యకర్తలు అశ్విత, తులసి, ఐటీఐ విద్యార్థులు ఉన్నారు.

సాంప్రదాయాలకు ప్రతీక మథురల రుషి పంచమి

- ఎంపీ గోడం నగేష్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మథుర ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మథుర ప్రజలు జరుపుకొనే ఋషి పంచమని జిల్లా ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని అందుతాండ గ్రామాన్ని ఆయన్ను సందర్శించారు. ముందుగా జ్వాలాముఖి (దుర్గాదేవి) ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ పీఠాధిపతి రాంసింగ్ మహారాజ్‌కు పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రెండు రోజులుగా జరుగుతున్న ఋషి పంచమి కార్యక్రమంపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రితేష్ రాథోడ్, మాజీ జడ్పీటీసీ ఆర్క పుష్పలత, చందా సింగ్, వైస్ ఎంపిపి పద్వాళ్ గోపాల్‌సింగ్, నాయకులు వామన్ పటేల్ గీత్తే, అరేల్లి రాజలింగం ఉన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : పర్యావరణ పరిరక్షణతో పాటు నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ శానిటరి ఇన్స్‌పెక్టర్ శంకర్ అన్నారు. ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛతహి సేవలో భాగంగా వాగులో క్లీనింగ్ నిర్వహించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా గణేష్ విగ్రహాలు వాగులో ఉండడంతో వాటిని తొలగించారు. వినాయకుల విగ్రహాల ఉండటంతో నీళ్లు రాకుండా అపేస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ అవికిరణ్, టీఎంసీ భాగ్యలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ పోశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్, కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్, కమీషనర్‌పై ప్రతిపక్ష కౌన్సిలర్లు కారింగుల సంకీర్తన, అబ్దుల్ ఖలీల్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరు అయిన టీయూఎఫ్ఐడీసీ నిధుల కేటాయింపులో తాము ప్రాతినిథ్యం వహిస్తున్న 2వ వార్డు, 8 వార్డుల పట్ల వివక్ష చూపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణంలో అభివృద్ధి పనుల కోసం రూ. 4.8 కోట్లు నిధులు రాగా, అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డులకు రూ.40లక్షలు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. తాము ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డులకు కేవలం రూ.10లక్షల చొప్పున కేటాయించారని పేర్కొన్నారు. చైర్మెన్ తన వార్డుకు రూ.1.19కోట్లు కేటాయించుకుని, తమ పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఇక నైనా టెండర్లను రద్దు చేసి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలని, లేనట్లైతే కోర్టుకు వెళ్లడానికి సైతం వెనకాడమని పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తాంసి

పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షులుగా జక్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తుల శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడిగా జక్కుల రవీందర్, మహిళ ఉపాధ్యక్షులుగా జి. సరిత, కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పూలమాల శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమపై ఉన్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

నవతెలంగాణ- నేరడిగొండ

మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ని పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్ మండల నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల జీవితాలను చక్కగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీఎంపీపీ రాథోడ్ సజన్, పీఆర్‌టీయూ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా ప్రతిజ్ఞ



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్ కాలనీలోని మహాత్మ జ్యోతి బాపూలే గర్ల్స్ పాఠశాలలో సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం తరఫునుంచి నిర్వహించిన స్వచ్ఛత హి సేవా స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజుర సత్యం మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మరుగుదొడ్లను నిర్మించుకోవాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేయకూడదని, అవగాహన లేని వారికి మరుగుదొడ్ల పైన అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, షబ్బీర్ పాషా, మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను రక్షించే బాధ్యత తీసుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్



మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలనీ ఈజీఎస్ ఏపీఓ జాదవ్ సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో రోడ్డుకు ఇరు వైపులా నాటిన మొక్కలకు కంచే ఏర్పాటు చేశారు. మొక్కలను రక్షించడానికి వేసిన కంచెలను ఎవరు కూడా తీయకూడదని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు చాలా అవసరమని సూచించారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ మోతీరాం గ్రూప్ మెట్ కూలీలు ఉన్నారు.

న్యూ కాలనీ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-బోథ్

న్యూకాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని న్యూకాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోని మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే కాలనీవాసుల కోరిక మేరకు తక్షణమే తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, మండల ప్రత్యేకాధికారికి ఆదేశించారు. అలాగే ఇంటి పరిసరాల చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి, త్వరలోనే రోడ్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు ఎలక రాజు, శ్రీధర్‌రెడ్డి, రఫీ, శ్రీకాంత్ రెడ్డి, మేడిచెల్మా ప్రవీణ్, సోమేష్ పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-నేరడిగొండ

టీయూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్‌రెడ్డి పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పేద విద్యార్థులకు మేలు చేసేలా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం డీఎస్సీ నియామకాలు దసరా లోపు పూర్తిచేయాలని పెండింగ్ డీఏలను వెంటనే అందజేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నేరడిగొండ మండలశాఖ అధ్యక్షులుగా ఎస్వీ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏ.కిరణ్‌కుమార్, గౌరవ అధ్యక్షులుగా బి.గంగాధర్, ఆర్థిక కార్యదర్శిగా జాదవ్ జగదీష్ ఎన్నికయ్యారు. వీరితో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

26న తెలంగాణ వీరనారి ఐలమ్మ 129వ జయంతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ వీరనారి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని 26న రిమ్స్ ముందర గల ఐలమ్మ విగ్రహం వద్ద అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, బీసీ సంఘం నాయకులు మన రజక కుల బాంధవులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా 26న మన సంఘం రజకుల కులవృత్తికి సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరు కాగలరు అదేవిధంగా ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ ఉంటుంది యువకులు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని సంఘం నాయకులు రజక సంఘం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముల్కల్వార్ సంతోష్, ముస్కు వినోద్ తెలిపారు.

ప్రజావాణికి పెద్ద ఎత్తున దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు సమస్యలు మొరపెట్టుకునేందుకు వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీఓ లోకేశ్వరరావుతో కలిసి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌లో పోషకాహార వారోత్సవాలు

నవతెలంగాణ-వాంకిడి



మండలంలోని లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార వారోత్సవాల్లో భాగంగా పోషకాహారంపై గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహించి 52 మందిని పరీక్షించి జ్వరంతో బాధపడుతున్న నలుగురికి మలేరియా పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పోచం, అంగన్‌వాడీలు రాజకుమారి, పోతుబాయి, వీణ, గర్భిణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్టే తెచ్చిన పట్టించుకోని అధికారులు

- పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగిన బాధితుడు
- తహసీల్దార్ హామీతో శాంతించిన రైతు



నవతెలంగాణ-కౌటాల

భూ వివాదంలో సిర్పూర్ సివిల్ కోర్టు నుంచి తనకు అనుకూలంగా స్టే తెచ్చిన రెవెన్యూ అధికారులు పట్టించుకోని కారణంగా ఓ వృద్ధ రైతు తన కుటుంబంతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసన చేపట్టటం చర్చనీయాంశం అయింది. కుటుంబంతో వచ్చిన ఆ రైతు తనకు న్యాయం చేయకపోతే పురుగులమందు తాగునని కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ పుష్పలత అక్కడి చేరుకొని బాధితుడితో మాట్లాడారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో వారు ఇంటికి వెళ్లిపోయారు. అంతకు ముందు మండలంలోని గుండాయిపేట్ గ్రామానికి చెందిన మాండోగడె పత్రు మాట్లాడుతూ నాలుగు సంవత్సర క్రితం గుండాయిపేట్ గ్రామ శివారులోని సర్వేనంబర్ 167/28లో గల ఐదెకరాల భూమిలో నుంచి రెండు ఎకరాలను అదే గ్రామానికి చెందిన ఎల్మోలే బాబారావుకు రూ.లక్ష పదివేలకు బేరం కుదుర్చుకున్నాడు. అయితే సదరు వ్యక్తి రూ.50 వేలు ఇచ్చి మిగిత డబ్బులు ఇవ్వనని చెప్పడంతో సంవత్సరం క్రితం సివిల్ కోర్టును ఆశ్రయించడంతో తనకు అనుకూలంగా కోర్టు స్టే ఇచ్చిందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కోర్టు ఆర్డర్ చూపించిన పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. కోర్టు స్టే ఉన్న కూడా సదరు వ్యక్తి సాగు చేస్తున్నాడని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. న్యాయం కోసం నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. అధికారుల హామీతో ఆందోళన విరమించనని న్యాయం జరగకుంటే మరోసారి ఆందోళనలు చేపడుతానని స్పష్టం చేశారు.

భూమి పట్టా చేసి ఇస్తే కొడుకులు చూసుకోవడం లేదు

భూమి పట్టాను కొడుకుల పేరిట చేసి ఇస్తే తనను పట్టించుకోవడం లేదని గిన్నెల్ హెటీ గ్రామానికి చెందిన మొర్లే పోషం దంపతులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. తన కున్న పదిహేను ఎకరాల భూమిని తన ముగ్గురు కొడుకులు భగవంతం, భీంరావ్, నారాయణలకు పట్టా చేసి ఇచ్చానని ఇప్పుడు తమను కనీసం పట్టించుకోవడం లేదని వాపోయాడు. తల్లిదండ్రులకు మద్దతుగా నలుగురు కూతుర్లు తహసీల్దర్ ఆఫీస్‌కు వచ్చి సోదరుల తీరు సరిగ్గా లేదని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ పుష్పలత తగిన న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

యువజన క్రీడా పోటీలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా ఈ నెల 28న ప్రారంభం కానున్న ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా ఆయా అంశాలలో నిర్వహించనున్న పోటీలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించిన కళాకారులైన యువతీయువకులకు జానపద నృత్యం-సమూహం, జానపద నృత్యం-వ్యక్తిగతం, జానపద పాట-సమూహం, జానపద పాట-వ్యక్తిగతం, లైఫ్ స్కిల్స్, కాంపోనెంట్-కథ రచన, పోస్టర్ మేకింగ్, సైన్స్ ఫెయిర్ మేళ, ప్రకటన, ఫోటోగ్రఫీ పోటీలలో, టెక్స్ టైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు ప్రతి అంశంలో పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించి ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీలలో పాల్గొని యువ కళాకారులు జిల్లాకు చెందిన వారై ఉండాలని, పోటీ నిర్వహించే నాటికి వారికి వయస్సు 15-29 సంవత్సరాల మధ్య ఉండాలని, సామాగ్రిని అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. జానపద నృత్యం-సమూహంలో 10 మంది సభ్యుల బృందం 15 నిమిషాల గరిష్ట కాలపరిమితి మించకుండా ప్రదర్శన చేయాల్సి ఉంటుందన్నారు. జానపద పాట-సమూహంలో 10 మంది కంటే ఎక్కువ సభ్యులు ఉండరాదని, పోటీలు జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్ ఫంక్షన్ హాల్‌లో ఉంటాయన్నారు. ఇతర వివరాలకు 9440010453 నంబర్ సంప్రదించాలని పేర్కొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

నవతెలంగాణ-బెజ్జూర్

ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. కరీంనగర్ నుండి ఆటోలో బట్టలు అమ్మడానికి బెజ్జూరుకు వస్తున్న క్రమంలో బెజ్జూర్ సబ్ స్టేషన్ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సంక్షేమ భవన్ ఎదుట ధర్నాలో జిల్లా నాయకులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ ముందు నిర్వహించిన ధర్నాలో జిల్లా నాయకుడు రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలన్నారు. ధరలు పెరగడంతో మెనూ ప్రకారం వారికి నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల సంక్షేమ హాస్టల్‌లలో 3.30 లక్షల మంది విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వం హాస్టళ్లకు శాశ్వత ప్రాతిపదికన భవనాలు నిర్మించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాస్కే నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, గణేష్ పాల్గొన్నారు.

వ్యతిరేక విధానాలను ఐక్యంగా ఎదుర్కొందాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్
- జిల్లా కేంద్రంలో బ్లాక్ డే



ఆసిఫాబాద్ : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. కేంద్ర కార్మిక సంఘం పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ నుండి కుమురం భీమ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నాలుగు లేబర్ కోడ్‌ల పేపర్లను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. వాటిని రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మిక వర్గాలు వ్యతిరేకిస్తున్న ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ప్రజాస్వామ్యంలో ఇది సరైన విధానం కాదన్నారు. చట్టాలు రద్దు చేసే వరకు కార్మికులకు అండగా ఉండి పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, జిల్లా కమిటీ నాయకులు కృష్ణమాచారి, మాట్ల రాజు, బాబురావు, మడవి చంద్రకళ, శారద, మాయ, రూప, కళావతి, పార్వతి పాల్గొన్నారు.

ఏఐటీయుసి ఆధ్వర్యంలో..

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద జిల్లా అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. బొగ్గు బ్లాక్లను వేలం వేసే ప్రక్రియను ఆపివేయాలని, సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా ఉండి నిరంతరం పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, చిరంజీవి, నాయకులు శ్రీనివాస్, మధుసూదన్, బాలు, షేఫీ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, గత నాలుగేళ్లుగా ఈ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం లెక్క చేయడం లేదన్నారు. దీనిని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇరిగిరాల శంకర్, మల్లేష్, రమేష్, తిరుపతి, భూమయ్య, బాపు, సంజీవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ, సాయి పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ : ప్రతులను దగ్ధం చేస్తున్న సీఐటీయూ నాయకులు

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-కౌటాల

గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులు కోరారు. సోమవారం ఎంపీడీఓ మహేందర్ రెడ్డికి కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుబ్బ సాయి క్రిష్ణ మాట్లాడుతూ జనవరి నుండి నిధులు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి గ్రామ పంచాయతీలో పెట్టుబడి పెడుతున్నామని, కేంద్రం విడుదల చేసిన అరకొర నిధులను వినియోగించుకోవడానికి చెక్కులు తయారు చేసుకొని ఎస్టీఓలో వేసుకుంటే అవి కూడా రిజెక్ట్ అవుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి చెక్కులు ఆమోదం అయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు పెందూర్ భాస్కర్, ఉపాధ్యక్షులు పుల్లల రమేష్, గుజ్జ అంజలి, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి కవిత, సలహాదారులు సునిత, అశోక్, మీడియా కన్వీనర్ సాయి, క్రిష్ణ, విఠల్ సభ్యులు తిరుపతి శివాజి, శ్రావణి, రోజ్‌మేరీ, జ్యోత్స్న, తిరుపతమ్మ సంధ్యారాణి, అనూష ఉన్నారు.





దహెగాం : గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చౌదరి రాజేష్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటి నుండి గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాక పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీల నిర్వహణ తలకు మించిన భారంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీల నిర్వహణలో రోజువారి ట్రాక్టర్ నిర్వహణకు డీజిల్‌కి కూడా డబ్బులు లేకుండా కష్టలు పడుతున్నామన్నారు. గ్రామపంచాయతీ నిర్వహణకు నిధులతో పాటు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిల సంఘం మండల ప్రధాన కార్యదర్శి సుమలత, పంచాయతీ కార్యదర్శులు గట్టు శివప్రసాద్ గౌడ్, ప్రణీత్ బాబు, విజయ్ పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శిక్షణ అనంతరం బ్యాంకు రుణాలపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కులవృత్తులు చేసుకునే వారి అభివృద్ధి కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో 2 వేల 196 దరఖాస్తులు రాగా మొదటి దశలో గ్రామపంచాయతీల పరిధిలో 992 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, రెండవ దశలో 864 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, మూడవ దశలో 447 దరఖాస్తుల మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, డీఆర్‌డీఓ దత్తారాం, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డీపీఓ బిక్షపతి, అధికారి ప్రశాంత్, అమలు కమిటీ సభ్యులు శ్రీశైలం, మురళి పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి

- జీఎం ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-రెబ్బెన

బావితరాలకు పచ్చదనం అందిచడం ప్రతి పౌరుని బాధ్యతని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్వచ్ఛత పఖ్వాడ (స్పెషల్ కాంపెయిన్ 4.0) కార్యక్రమంలో భాగంగా ఖైరిగూడ ఉపరితల గని సమీపంలో ఏరియా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీ అండ్ ఎండీ ఎన్.బలరాంను మొక్కలు నాటే విషయంలో ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ఒక్కరే ఇప్పటి వరకు 16 వేల మొక్కలు నాటారన్నారు. అలాగే ప్రతి వ్యక్తి ఇంట్లో శుభకార్యాలు, పుట్టినరోజు వేడుకలు, లేదా అమ్మ పేరు మీద ఒక మొక్క నాటితే పచ్చదనం పెరుగుతుందన్నారు. ఒక్క సారి మాత్రమే వినియోగించే వస్తువులు ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, ప్యాకింగ్ కవర్లను ఉపయోగించొద్దని కోరారు. మార్కెట్‌కు వెళ్లినప్పుడు వాటికి ప్రత్యామ్నయంగా పేపర్, జ్యుట్ బ్యాగులు తీసుకెళ్లాలన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి ఆధ్వర్యంలో జ్యుట్ బ్యాగులు పంపిణి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ఓటూ జీఎం కె.రాజమల్లు, ఖైరిగూడ పీఓ ఎం.నరేందర్, డీజీఎం (స్టోర్స్) శ్రీనివాస్, డీజీఎం(వర్క్ షాప్) కృష్ణమూర్తి, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న పాల్గొన్నారు.



మొక్కలు నాటినంతరం మాట్లాడుతున్న జీఎం ఎం. శ్రీనివాస్

ఖైరిగూడ ఓసీ సందర్శించిన జీఎం

ఖైరిగూడ ఓసీని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగూడ ఓసీ పని స్థలాలు వీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై గని అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున పనులు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె రాజమల్లు, ఖైరిగూడ పీఓ మచ్చగిరి నరేందర్, మేనేజర్ జె శంకర్ పాల్గొన్నారు.

గర్భిణీకి తప్పని తిప్పలు

నవతెలంగాణ-బెజ్జూర్



గర్భిణీకి తప్ప తిప్పలు తప్పడం లేదు. పెంచికలపేట మండలం కమ్మర్గాం గ్రామానికి చెందిన సిడాం శ్యామల సోమవారం పురిటి నొప్పులతో బాధపడుతూ బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వెళ్ళింది. మారుమూల గ్రామానికి అంబులెన్స్ వచ్చిన వెనక పట్టిలు ఊడిపోవడంతో ఆలస్యమైంది. గంట ఆలస్యంగా అంబులెన్స్ మరమ్మతులు చేసుకొని బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రసవం కోసం వచ్చిన కాన్పు కాలేదు. వైద్య సిబ్బంది బెజ్జూర్ నుండి మంచిర్యాలకు ఆస్పత్రికి తరలించారు. ఆదివాసీ గర్భిణీ హాస్పిటల్‌కు వెళ్లాలంటే అంబులెన్స్‌కు సరైన రహదారి లేక ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో అంబులెన్స్ రాలేని పరిస్థితి ఉంది. ఈ గ్రామాల వైపు అధికారులు ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీ గ్రామాలైన గుండెపల్లి, కమ్మర్గాం, జిల్లెడ, నందిగామ, మురళిగూడ అటవీ ప్రాంతాల్లో ఉన్న ఈ గ్రామాలకు అత్యవసర పరిస్థితులప్పుడు అంబులెన్స్ రావడం కూడా ఇబ్బంది అవుతుంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు.

లాభాల వాట చెల్లింపు నిర్ణయంపై హర్షం



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు రూ. 5 వేలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల కాంట్రాక్ట్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సభ్యులు ప్రకాష్ రావు మాట్లాడుతూ సింగరేణి అధికారులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాటా ప్రకటించిందన్నారు. కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కృషితో సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో రూ.ఐదు వేల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. హామీలు ఇచ్చిన అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక హామీలను అమలు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, విద్యుత్, రూ.పది లక్షల ఆరోగ్య శ్రీ, రైతుల రుణమాఫీ, రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్ లాంటి హామీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రజా, యువజన, కార్మిక, అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఐఎన్‌టీయూసీ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, సంస్థ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లాస్, జిల్లా నాయకులు దుర్గం రవీందర్, పుదరి సాయి, కాంట్రాక్టు కార్మికులు రాజేష్, శ్రీనివాస్, సంతోష్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకపోతే మహాధర్నాకు సిద్ధం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపడుతామని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి.శాంతికుమారి స్పష్టం చేశారు. టీఎస్‌యూటీఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబుకు గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ అన్ని యాజమాన్యాల గురుకుల పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని పాఠశాలల పని వేళలు ఒకే విధంగా ఉండాలని అన్నారు. కాని ఇది అమలు కావడం లేదన్నారు. మెస్ ఛార్జీలు పెరిగిన రేట్లకు అనుగుణంగా పెంచాలని, అన్ని గురుకులాలను కామన్ డైరెక్టరేట్ చేయాలని, గురుకులు ఉపాధ్యాయులందరికీ హెల్త్‌కార్డ్స్ మంజూరు చేస్తూ నగదు రహిత వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం రెండో దశ కార్యాచరణలో భాగంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్వతి, సంతోష్, పాల్, సురేందర్, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఇన్‌చార్జి విద్యాధికారి ఉదయబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. పదివేలు ఇస్తామని ప్రకటించిందని దానిని వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్రంగి శారద, పగిడి మాయ, కోశాధికారి రూప, కమిటీ సభ్యులు, అనసూయ బాయి, రాంటెంకీ శ్యామలా, విజయ, బావునే బాబురావు, ఎల్కరి పార్వతీ, సమతా, లక్ష్మీ, మల్లిక, మడావి చంద్రకళ, ఊర్మిళ, వసంత, కమల సువర్ణ, కళ పాల్గొన్నారు.



పోన్కాల్‌లో న్యాయ మహా అభియాన్

నవతెలంగాణ-జన్నారం



వైద్య శిబిరాలను ఆదివాసీ ప్రజలు వినియోగించుకోవాలని మంచిర్యాల ఏటీడీఓ పురుషోత్తం సూచించారు. సోమవారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీలో కొల్లం, ఆదివాసీ, గిరిజనులకు ప్రధానమంత్రి జాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గిరిజనులకు ఆధార్ కార్డు, పీఎం జంధన్ ఖాతాలను ఓపెన్ చేయించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫోన్ కాల్ ఈఓ రాహుల్, కొలం గిరిజనులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జన్నారం



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 విభాగంలో మంచిర్యాల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సత్తా చాటిన స్లేట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని హైటెక్ సిటీ మంచిర్యాల క్లబ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీలో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-17 బాలుర విభాగంలో రాధే శ్యామ్, అండర్-14 బాలికల విభాగంలో శ్రీకృతి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఆ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది అభినందించారు.

మున్నూరు కాపు సంఘం నిర్మల్ జిల్లా బాధ్యుడిగా కాసెట్టి లక్ష్మణ్

నవతెలంగాణ-జన్నారం

మున్నూరు కాపు సంఘం నిర్మల్ జిల్లా బాధ్యుడిగా మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన కాసెట్టి లక్ష్మణ్‌ను నియమించినట్లు మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తం రావు సోమవారం తెలిపారు. సందర్భంగా కాసెటి లక్ష్మణ్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కాపు సోదరులంతా ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.

తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-తాండూర్



ఎఫ్ఎల్ఎన్‌పై తెలుగు బోధించే ఉపాధ్యాయులకు రూమ్ టు రీడ్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగళ్ళపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు సంబంధించిన కనీస సామర్థ్యాలు చదవడం, రాయడం తప్పనిసరిగా వచ్చేటట్లు చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా లైబ్రరీ పీరియడ్‌ను నిర్వహించాలని, విద్యార్థుల అందరి వివరాలను ప్రశస్తి యాప్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎస్ మల్లేశం, తాండూర్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్‌లు హరిప్రసాద్, విద్యాసాగర్, వేణుగోపాల్ రావు, సురేష్, నాగరాజు, తిరుపతి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి 100 సిమెంట్ బస్తాల విరాళం

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణనికి మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ రూ.35 వేల విలువగల 100 సిమెంట్ బస్తాలను ఆలయ కమిటీ నిర్వాహకులకు సోమవారం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. సందర్భంగా మాజీ జడ్పీటీసీని ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం దరి చేరకుండా ఉంటుందని ఎంపీఓ అనీల్ కుమార్ సూచించారు. సోమవారం బోయపల్లి రేచీని గ్రామ పంచాయతీలో పర్యటించి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి పరిసరాల్లో ఖాళీ డబ్బాలు, సీసాలు, పూల కుండీలు మొదలగు వాటిలో వర్షం నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడని కూలర్లలో నీరు తీసివేయాలిని తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాలలో దోమలు గుడ్లు పెట్టి సంతతిని వృద్ధి చేసుకుంటాయన్నారు. దోమల పెరుగుదల ఎక్కువయ్యి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు దోమలను నివారించేందుకు కాల్వల చుట్టూ, నీరు నిలిచే ప్రదేశాలలో బై లార్వా స్ప్రే చేయాలని సూచించారు. ఆయనతో రేచిని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, బోయపల్లి ఇన్‌చార్జి పంచాయతీ సెక్రెటరీ క్రాంతి పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని నెంబర్ 66, 67 రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల వద్ద ఏర్పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈసా కోరారు. సోమవారం రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ బ్రిడ్జిలో నీరు నిలవడం వల్ల ప్రజా రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. తాండూర్, అచలాపూర్, రేచిని, గోపాల్ నగర్ ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే రైల్వే బ్రిడ్జిలను దాటి రావాల్సి ఉంటుందని తెలిపారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలలో భారీగా నీరు నిలవడం వల్ల రవాణా వ్యవస్థ స్తంభించిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రం నుండి, పోలీస్ స్టేషన్, హై స్కూల్, గవర్నమెంట్ హాస్పిటల్, పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయం వెళ్లాలంటే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లాల్సి ఉంటుందని, నీరు నిలిచిన అండర్ బ్రిడ్జిలను దాటాలంటే వైద్య సిబ్బంది, టీచర్లు పోలీస్ శాఖకు చెందిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలు మాజీ మండల అధ్యక్షులు సిరంగి శంకర్ మాసాడి తిరుపతి, ఎండీ జబ్బార్, ఎండీ గౌస్, ఎండీ జావూద్, హుస్సేన్, ఆదం ఖాన్, కోరల శంకర్, ఊపుట్ల పోషం పాల్గొన్నారు.

వాస్తవ లాభాలు ప్రకటించడంలో విఫలం

- టీబీజీకేఎస్ నాయకుడు రత్నాకర్ రెడ్డి

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థకు సంబందించిన వాస్తవ లాభాలు ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టీబీజీకేఎస్ నాయకుడు రత్నాకర్‌రెడ్డి ఆరోపించారు. ఇందారం-1ఏ, ఓసీ కార్మికులతో కలిసి సోమవారం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకండా నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. 2023-24 సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అహర్నిశలు సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కార్మికులకు అన్యాయం జరుగకుండా వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికల వాట చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది సింగరేణి లాభాలను భారీ మొత్తంలో కార్మికులకు పంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించుకోగా లాభాలు పెరిగినా కార్మికులకు అందింది అంతంత మాత్రమే అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కా ర్మిక సంఘం నాయకులు నరేష్, ఆకుల రవీందర్, సందీప్ సింగ్,విజయ్ కుమార్, రాజ్‌కుమార్, యాకూబ్ అలీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారమే పిల్లల ఎదుగుదలను నిర్ధారిస్తుంది

నవతెలంగాణ-తాండూర్

పౌష్టిక ఆహారమే పిల్లల ఎదుగుదల నిర్ధారిస్తుందని ప్రభుత్వ వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. సోమవారం తాండూర్ మండలంలో పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రోత్ స్కేల్‌పై పిల్లల ఎత్తు, బరువులు, జబ్బచుట్టుకొలతలను సరిచూసి పోషణ స్థాయిని నిర్ధారించారు. అవసరమైన పిల్లలకు సిరప్స్ మల్టీవిటమిన్, ఐరన్ అందించారు. ముగ్గురు పిల్లలను డాక్టర్ వద్దకు రెపేర్ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, హెల్త్ సూపర్‌వైజర్ రమ, ఆర్‌డీఎస్‌కే టీం, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, జమున పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మధ్యాహ్న భోజన, జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆకుల తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన , గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రతి నెల చెల్లించే వేతనాలు, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దసరా పండగ వచ్చేస్తున్నా ప్రభుత్వ మాత్రం వేతనాలు, బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పండగ పూట కూడా పస్తులే ఉండాలా అంటూ కార్మికులు బాధపడుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ,మధ్యాహ్న భోజన కార్మిక సంఘల నాయకులు కాంతమ్మ, రజిత, సత్తమ్మ, పోసవ్వ, రాజవ్వ, సాగర్, రాజమల్లు, సుధాకర్, రాజన్న, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

నికరంగా వచ్చిన లాభంలో 33 శాతం కార్మికుల వాట

- ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య



నవతెలంగాణ-జైపూర్

ఈ ఏడాదిలో సింగరేణి సంస్థ సాధించిన నికర లాభం రూ.2,388.2 కోట్లు కాగా కార్మికుల వాట 33 శాతం రూ.788.2 కోట్లు కార్మికులకు చెల్లిస్తున్నారని ఇది ప్రతి సంవత్సరం సింగరేణిలో ఆనవాయితిగా నికర లభం నుండి కార్మికుల వాట చెల్లించడం జరుగుతుందని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య అన్నారు. ఇందారం-1ఏ గని పిట్ కార్యదర్శి చింతల నవీన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదాతో కలిసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికులు ఏఐటీయూసీని ఆదరిస్తున్న తీరును తట్టుకోలేని ఇతర కార్మిక సంఘాల వారు అవగాహన లేకుండా మాట్లాడుతూ సింగరేణి స్థూల లాభాల మీద వాట చెల్లించాలని కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థూల లాభాల నుండి లాభాల వాట చెల్లించిన చరిత్ర ఎప్పుడైనా చూశారా...? అని ప్రశ్నించారు. సింగరేణిలో లాభాల వాట తీసుకొచ్చింది ఏఐటీయూసీ అని తెలిపారు. ఇందారం గని ఓసీ పైన ఉద్యోగ సోదరుల అవసరాల మేరకు వసతులు మెరుగుపర్చాలని కోరుతూ యాజమాన్యంతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకే ఓసీ పిట్ కార్యదర్శి అగ్గు శ్రీకాంత్, ఆఫీస్ బేరర్ నాగభూషణం, కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బాలకృష్ణ, వెంకటేష్, రమేష్, సురేష్ బాబు, నవీన్, అజయ, కేశవరావు, హన్మంతు, పూల శ్రీను, సూర్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యూసఫ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేసిన ఆదివాసులను విడుదల చేయాలి

నవతెలంగాణ-జన్నారం



అటవీ ప్రాంతంలో ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారననే నెపంతో పది మంది ఆదివాసీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు తరలించడాన్ని ఖండిస్తున్నామని ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు దువ్వ యశ్వంత్, తుడుము దెబ్బ మండల అధ్యక్షుడు రాయి సెండం కాళీ అన్నారు. సోమవారం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006 ఆదివాసీలకు అడవిలో నివసించే హక్కును కల్పిస్తుందని తెలిపారు. ఆదివాసులు తమ స్వభావారీత్యా స్థిర నివాసాలు ఏర్పరచకుండా అడవి ప్రాంతాలలో సంచార జీవితం గడుపుతుంటారు. ఆహార సేకరణలో భాగంగా వివిధ అటవీ ప్రాంతాలకు సంచారం వెళ్లి మళ్లీ తిరిగి వస్తుంటారు. అందులో భాగంగానే కవ్వాల్ అటవీ ప్రాంతంలో తాత్కాలిక ఆవాసాలను గుడారాలుగా, గుడిసెలుగా ఏర్పాటు చేసుకున్నారు. టైగర్ జోన్‌ను ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రారంభించిన అప్పటి పాలకులు వేల మంది ఆదివాసీలను నిర్వాసితులుగా మార్చారన్నారు. నిజానికి కవ్వాల్ పులుల అభయారణ్యం అనే పేరు తప్పితే నేడు అక్కడ ఒక పులి కూడా లేని వాస్తవాన్ని అధికారులు దాస్తున్నారని విమర్శించారు. మరోవైపు నిలువ నీడలేని ఆదివాసీలు తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటు చేసుకుంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వకుండా వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆత్రం రాజు పటేల్, కొమురం లక్ష్మణ్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

- సింగరేణి ఐక్యవేదిక నాయకుల డిమాండ్



నవతెలంగాణ-తాండూర్

తెలంగాణ బొగ్గు బావులను సింగరేణి కేటాయించాలని సింగరేణి ఐక్యవేదిక నాయకుడు డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా, దేశవ్యాప్త నిరసనలో భాగంగా బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద లేబర్ కోడ్ పత్రాలను ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్లకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని కోరారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకు లను, బేషరతుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శ చాంద్ పాష, హెచ్ఎంఎస్ నాయకులు, టీఎస్ఈఎస్ రాష్ట్ర నాయకులు నీరటి రాజన్న, మహేందర్ పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నవతెలంగాణ-జన్నారం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ అంబటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు కూకటికారి బుచ్చయ్య అన్నారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు బ్లాక్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికవర్గ హక్కులను స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చిందని వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. ఆ నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం కలిగిస్తాయన్నారు. కార్మికుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఈ లేబర్ కోడులను నిరసిస్తూ ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించామన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకేపీ విఓఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీంలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు చేపూరి లక్ష్మి, వెంకవ్వ, లక్ష్మి, ముత్తవ్వ, లావణ్య, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘ నాయకులు మోదం పెళ్లి అచ్చన్న, రామచంద్రు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-తాండూర్



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం దరి చేరకుండా ఉంటుందని ఎంపీఓ అనీల్ కుమార్ సూచించారు. సోమవారం బోయపల్లి రేచీని గ్రామ పంచాయతీలో పర్యటించి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటి పరిసరాల్లో ఖాళీ డబ్బాలు, సీసాలు, పూల కుండీలు మొదలగు వాటిలో వర్షం నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడని కూలర్లలో నీరు తీసివేయాలిని తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాలలో దోమలు గుడ్లు పెట్టి సంతతిని వృద్ధి చేసుకుంటాయన్నారు. దోమల పెరుగుదల ఎక్కువయ్యి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు దోమలను నివారించేందుకు కాల్వల చుట్టూ, నీరు నిలిచే ప్రదేశాలలో బై లార్వా స్ప్రే చేయాలని సూచించారు. ఆయనతో రేచిని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, బోయపల్లి ఇన్‌చార్జి పంచాయతీ సెక్రెటరీ క్రాంతి పాల్గొన్నారు.

డిపార్ట్మెంటల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-మందమర్రి

డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో 60వ వార్షిక డిపార్ట్మెంటల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను సోమవారం కేకే డిస్పెన్సరీ డా నాగేశ్వర్రావు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్ ప్రారంభించారు. విన్నర్స్ కాసిపేట్ గ్రూప్, రన్నర్స్‌గా కేకే గ్రూప్ నిలిచాయి. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ సి అండ్ ఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొని ప్రతి సంవత్సరం బహుమతులు సాధిస్తూ సంస్థకి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హానరబుల్ సెక్రటరీ ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివ కృష్ణ, బాస్కెట్ బాల్ కెప్టెన్ మనోహర్, క్యాప్టెన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు డివిజన్ స్థాయి ఆటల పోటీలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మంచిర్యాల డివిజన్ స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి మాడవి గంగారాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లక్షెటిపేట మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు అండర్-14, అండర్-17 విభాగంలో పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలీబాల్, కొక్కో, కబడ్డీ, అథ్లెటిక్, ఆర్చరీ, చెస్, క్యారంకు సంబంధించిన క్రీడాంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గంటలకే పోటీలు ప్రారంభమవుతాయని, ప్రతి పాఠశాల నుండి కనీసం 15 మంది విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జోనల్ స్థాయి పోటీల కోసం గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల ఆసిఫాబాద్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. వివిధ పాఠశాల నుండి వచ్చే విద్యార్థులు ప్రధానోపాధ్యాయుల ద్వారా బోనఫైడ్ తీసుకుని రావాలని సూచించారు.

ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాట, బోనస్ చెల్లించాలి

నవతెలంగాణ-జైపూర్

సింగరేణికి సంబంధించిన లాభాల వాట, బోనస్ చెల్లింపుల విషయంలో జైపూర్ థర్మల్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు అవకాశం కల్పించాలని హెచ్ఎంఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్ రావును కలిసిన ఎస్టీపీపీ హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షులు చిప్పకుర్తి సంపత్‌తో పాటు సాయికృష్ణ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై స్పందించిన ఈడీ రాజశేఖర్‌రావు సింగరేణి డైరెక్టర్ దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు.. అదేవిధంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో జరుగనున్న చర్చల్లో భూనిర్వాసితులకు సింగరేణిలో పర్మనెంట్ చేయడం, కాంట్రాక్టు కార్మికులకు రూ. 5 వేల అలవెన్స్ అందేలా అగ్రిమెంట్‌కు డిమాండ్ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరిన నాయకులు యాజమాన్యం స్పందించకుంటే ప్రభావిత గ్రామాలు, భూనిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

జన్నారంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జన్నారం

పట్టణంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. ప్రతి మంగళవారం పట్టణ కేంద్రంలో వారసంత ఉంటుంది. ఈ వారసంతకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వివిధ అవసరాల కోసం వస్తుంటారు. పట్టణంలో ఎక్కడ కూడా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఎదురుగా ఆదివారం రాత్రి సమయంలో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్ళ గ్రామంలో కలకలం రేపుతున్నాయి. గత నెల రోజుల కింద కూడా గ్రామ శ్మశాన వాటిక పరిసరాల్లో క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్ళ గుర్తించారు. అవి మరవకముందే మరోసారి పాఠశాల ముందర జిల్లేడు ఆకులతో చేసిన ఇస్తరాకులో కుంకుమ. ఎర్రని. నల్లని. దారాలు.



గుడ్లను ఉంచారు. సోమవారం అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి, భయాందోళనకు గురయ్యారు. ఆశ్రమ పాఠశాల పక్కన కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం కూడా ఉండటంతో ఈ క్షుద్ర పూజల వలన గ్రామస్తులతో పాటు వసతి గృహాల్లో ఉన్నటువంటి బాలబాలికలు భయాందోళనకు గురవుతున్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రాథమిక నేత్ర పరీక్షా కేంద్రం సహకారంతో ఈనెల 25న మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మాసం కిరణ్ మొదటి వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ మాసం అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం సొసైటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంతి వైద్యం తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రతిఒక్కరికి ఉచిత కండ్ల అద్దాలు, ఉచిత కంటి ఆపరేషన్ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ద్వారా పరీక్షలు చేయిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటి సభ్యులు పాల్గొన్నారు.



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. మండలం బీర్సాయిపేట్ గ్రామానికి చెందిన వైష్ణవి తనకి పైచదువుల కొరకు లోన్ కల్పించాలని, ఇంద్రవెల్లి మండలం వడ్‌గాం గ్రామానికి చెందిన సునీత తనకి ఏదైనా ఉద్యోగం ఇవ్వాలని, ఉట్నూర్ మండలం మారుతీగూడ గ్రామానికి చెందిన జంగుబాయి తమ గ్రామానికి మిని అంగన్‌వాడీ మంజూరు చేయాలని, ఇంద్రవెల్లి మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన కోవా హనుమంతురావు తనకి పట్టా ఇప్పించాలని కోరారు. పింఛన్, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, ప్రజలు దరఖాస్తులు అందజేశారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఏపీఓ వసంతరావు, డీఎంహెచ్ఓ కుడిమేత మనోహర్, ఏఓ దామోదర్, సందీప్ కుమార్, జెడీఎం నాగభూషణం, వసంతరావు, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించడం గర్వకారణం



నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (మహిళ), ఉట్నూర్, ఈ నెల 10 , 11వ తేదీలలో జరిగిన మొదటి న్యాక్ పీర్ టీమ్ సందర్శనలో బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించడం గర్వకారణమని ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణంలోని కేబి కాంప్లెక్స్‌లో గురుకులం డిగ్రీ మహిళా కళాశాల అక్రెడిటేషన్ పొందిన మొదటి డిగ్రీ కళాశాలాగా నిలిచింది. ఇది గిరిజన సంక్షేమ విద్యలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తోందని తెలిపారు. న్యాక్ పీర్ టీమ్ సందర్శనలో ఘనమైన గ్రేడ్‌గా విజయం సాధించిన సందర్భంగా కళాశాల బృందం సోమవారం ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తాని మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాల బృందాన్ని అభినందిస్తూ, మీరు చేసిన కృషి పట్టుదల ఈ విజయానికి దారితీసిందనీ ఇది మీ అందరికీ గొప్ప విజయంగా నిలిచిందని తెలిపారు. కార్యదర్శి సీతాలక్ష్మి, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, ఉప కార్యదర్శి పద్మ, సహాయ కార్యదర్శి సోమనాథ శర్మ ప్రత్యేక విధుల అధికారి సతీష్‌గౌడ్‌కు కళాశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వీఆర్ఏ స్థానం వారసత్వంతోనే భర్తీ చేయాలి



నవతెలంగాణ-బోథ్

పూర్వ వీఆర్ఏ స్థానం వారసత్వంతోనే భర్తీ చేయాలని సోమవారం పూర్వ దళిత వీఆర్ఏ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాష్ చంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీఆర్ఏలను ప్రభుత్వం సర్దుబాటు కింద ప్రమోషన్‌గా కేటాయించి, 55 నుంచి 61 సంవత్సరాల ఉన్న వీఆర్ఏలను ప్రమోషన్ కేటాయించకపోవడంతో వారు రోడ్డున పడ్డారన్నారు. వారి స్థానంలో వీఆర్ఏ పోస్టులకు వారసత్వంలోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీఓ నెంబర్ 81 ప్రకారం ప్రతి దళితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

పండుగలను ఘనంగా నిర్వహించేలా కృషి

- నూతన కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



హైందవ ధర్మం, సంప్రదాయం ప్రకారం పండుగలను ఘనంగా నిర్వహించేలా కృషి చేస్తున్నామని సనాతన హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి అన్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఎన్నుకోగా, మూడో సారి కూడా ప్రమోద్ ఖత్రిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కాగా సోమవారం గోపాలకృష్ణ మఠంలో నూతన కార్యవర్గాన్ని సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి మాట్లాడుతూ సనాతన ధర్మంలోని పండుగల విశిష్టతను తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గత 13 సంవత్సరాలుగా వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నందున మూడో సారి కూడా తనకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తాము చేస్తున్న కార్యక్రమాలను చూసి ఆర్యవైశ్య, విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు సనాతన హిందూ ఉత్సవ సమితిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బండారి వామన్, కోశాధికారి పడకండి సూర్యకాంత్, పూసం ఆనంద్‌రావు, సంజీవ్, సంతోష్, నర్సింగ్, దశరథ్, మహిపాల్ పాల్గొన్నారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలను అందజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నముల కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం దేశవ్యాప్త బ్లాక్ డే సందర్భంగా సీడబ్ల్యూసీ గోదాంలో హమాలీలతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ తదితర గోదాముల్లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించడంలో వారికి సౌకర్యాలు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమయ్యాయని అన్నారు. హమాలీలు అనేక సంవత్సరాలుగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, భద్రత కల్పించాలని పోరాటాలు చేస్తున్న పట్టీ పట్టనట్టుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హమాలీలకు వెల్ఫేర్ రోడ్డును ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి హమాలికి రూ.10వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. హమాలీలందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా రూ.6.10 లక్షలు ఇవ్వాలన్నారు. ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ సిఫారసుల ప్రకారం 50 కేజీల కన్నా ఎక్కువ బరువులను మోయించకూడదన్నారు. కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు దస్తగిరి, శంబాజీ, వసంత్, గోపాల్, ప్రమోద్, రోహిదాస్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకు వైద్య సేవలందించాలి

- జిల్లాలో రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు పర్యటన
- పలు ప్రయివేటు ఆస్పత్రిల తనిఖీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ నిబంధనల మేరకే ప్రయివేటు ఆస్పత్రిలో వైద్య సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ బాసర జోన్ ప్రత్యేకాధికారి డాక్టర్ జాన్‌బాబు అన్నారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు తీరును పర్యవేక్షించుటగాను జిల్లాలో ఆయన సోమవారం పర్యటించారు. పట్టణంలోని గజనన్, దేవిప్రియ ఆస్పత్రులను ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ బాసర జోన్ ప్రత్యేకాధికారి డాక్టర్ జాన్‌బాబు మాట్లాడుతూ ప్రయివేటు ఆస్పత్రులలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రయివేటు ఆస్పత్రులకు ప్రసూతి కోసం వచ్చే మహిళలకు సాధారణ కాన్పు అందించాలని సూచించారు. అవసరం ఉన్న మందులు మాత్రమే రాయాలని అంతేకాకుండా ముఖ్యంగా అవసరం ఉన్న టెస్టు మాత్రమే రాయాలని తెలిపారు. బిల్లులు వేసే సమయంలో కూడా ఒకటికి రెండుసార్లు ఆలోచించి, తక్కువ బిల్లు నిబంధనకు లోబడి వేయాలని సూచించారు. రోగులు ఫిర్యాదు చేస్తే ఎంక్వయిరీ అనంతరం చర్యలు తప్పవని ఆస్పత్రి యజమానులకు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డైరెక్టర్‌తో పాటు రాష్ట్ర బృందంలో వెంకట్‌రాంరెడ్డి, డీపీఎంఓ శ్రీనివాస్, ఆదిలాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, పీఓడీటీటీ డాక్టర్ నరేందర్ రాథోడ్, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.గజానంద్, కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, రాము పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ.నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంతో ఓటరు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ.నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ప్రయివేటు హల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో చాలా మంది డిగ్రీ పాస్ అయిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదన్నారు. గత ఎన్నికల్లో లక్ష 97 మంది ఓటర్లు ఉంటే లక్ష ఏడు వేల ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. అనేక మంది తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోలేదని తెలిసిందన్నారు. ప్రతి ఒక్కరిని చైతన్య పరిచి ఓటరు నమోదుకు కృషి చేస్తామన్నారు. ఈనెల 30 నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉందని, ప్రతి జిల్లాలో కార్యాలయాలు ఏర్పాటు చేసిన దరఖాస్తులు చేయిస్తామన్నారు. అదే విధంగా విద్యా సంస్థలకు చైర్మెన్‌గా తనకు నిరుద్యోగులతో పాటు విద్య రంగంలోని సమస్యలపై అవగాహన ఉందన్నారు. వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఏ పార్టీ నుంచి పోటీలో ఉంటానో త్వరలో వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి సహకారం అందించాలి...

జిల్లాకు వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ.నరేందర్ రెడ్డిను రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అదే విధంగా పట్టణానికి యువ నాయకుడు మౌనిష్‌రెడ్డి కూడా ఆయనను కలిసి పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల నారాయణరెడ్డి, గోపిడి రాంరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50వేల చెక్కు అందజేత

- 1989 పోలీసు బ్యాచ్ మిత్రుల ఉదారత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బాధిత ఏఎస్సై కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అందజేశారు. జిల్లాకు చెందిన ఏఎస్సై యూనుస్ ఖాన్ సీఐడీ హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తూ, జూలై 7న అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎలాగైనా ఆదుకోవాలనే ఉద్యేశంతో తన తోటి మిత్రుడు బ్యాచ్ సభ్యుడు ఆయన యూనుస్‌ఖాన్ కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా 1989 పోలీసు బ్యాచ్‌కు సంబంధించిన పోలీసు మిత్రులు కలిసి 50వేల చెక్కును సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏఎస్సై కొడుకు ఆదిల్‌ఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎలాంటి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుని ఆదేశించారు. కార్యక్రమంలో కోర్టు లైజన్ అధికారులు సయ్యద్ తాజుద్దీన్, ఈశ్వర్ సింగ్, రాఘువేంద్ర, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు ఏఎస్సై సుభాష్, హెడ్ కానిస్టేబుల్ అత్త ఉల్లాఖాన్, జహీరుద్దీన్, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కుమురంభీం 84వ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసుల అరాధ్యదైవం జల్.. జంగల్.. జమీన్.. కోసం పోరాడి అమరుడైనటువంటి కుమురంభీం 84వ వర్ధంతి సభ అక్టోబర్ 17న జోడేఘాట్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దానిని విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఐటీడీఏకు వచ్చిన కుమురంభీం మనవడు కుమురం సోనేరావుతో సమావేశం ఏర్పాటు చేసి జోడే ఘాట్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ఈ సభకు యావత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కుమురంభీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కుమురంభీం మనవడు కుమురం సోనేరావ్, మర్సుకోల తిరుపతి, రాంజీగోండ్ ఆశయ సాధన సమితి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పుర్కు బాపురావ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు అడా హన్మంత్‌రావ్, జెఏఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రబాన్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు తొడసం గజానంద్, ఆదివాసీ జిల్లా నాయకులు, కొట్నాక్ జంగు, ఆదివాసీ ఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు పెందూర్ రఘునందన్, కుడ్మేత బిర్షవ్, కుమ్ర జైతు, ఏఎస్ఎఫ్ ఆదివాసీ జిల్లా నాయకులు, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వడూరులో చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం పరిశ్రమలశాఖ ద్వారా సహకారం అందిస్తుందని, ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ సంతోష్ తెలిపారు. సోమవారం మండలంలోని వడూరు గ్రామ రైతు వేదిక భవనంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని మహిళలు, గ్రామీణ యువత వారికి ఇష్టమైన పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చెందవచ్చు అన్నారు. పీఎం విశ్వకర్మ శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ముద్ర, బ్యాంకు ద్వారా లోన్స్ పొందే ప్రయోజనాలను తెలిపి ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండటం వలన కుటుంబం అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సద్దాం, ఐకెపి సిబ్బంది, పెందూర్ దంజి, అరవింద్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని సోమవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా సత్యనారాయణ, కార్యదర్శిగా సూరజ్ సింగ్, ఉపాధ్యక్షుడిగా కేశవులు, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శిగా సరితారాణి, కోశాధికారిగా రాథోడ్ శ్రావణ్, రాష్ట్ర కౌన్సిలర్‌గా స్వామి, అనిల్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ప్రిన్సిపాల్ జాదవ్ గణేష్ కుమార్, శంకర్ వ్యవహరించారు. ఎన్నికల పర్యవేక్షుడిగా షేక్ మొహసిన్ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధికారి రవీందర్ కుమార్ ఆయా కళాశాలల ప్రిన్సిపల్‌లు అభినందించారు.

శిశుగృహానికి అగ్నిమాపక యంత్రం అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని శిశు సంక్షేమ గృహాన్ని జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మౌనిష్‌రెడ్డి సోమవారం సందర్శించారు. కాగా అధికారులు అగ్నిమాపక యంత్రం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన శిశుగృహ మేనేజర్ విజయలక్ష్మికి ఆ యంత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దినేష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శిశుగృహ సిబ్బంది ఉన్నారు.

మెగాస్టార్ గిన్నిస్ బుక్ సంబరాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్న శుభ సందర్భంగా ఆదిలాబాద్‌లో మెగా ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. సోమవారం శ్రీ అంజనీపుత్ర మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో మహేశ్వరి థియేటర్‌లో కేక్ కట్ చేశారు. ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం అనిల్, పర్వతనేని శ్రీనివాస్, జక్కుల కార్తీక్, సైరి వినయ్, భూపతి వివేక్, సంతోష్ ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలో గిరి పోషణ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని పిట్టబొంగరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కేస్లాపూర్ ఆశ్రమ పాఠశాల బాలికలులో సోమవారం గిరి పోషణ ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రక్త నమూనాలను సేకరించారు. రక్త పరీక్షల రిపోర్టు ఆధారంగా రక్తలేమితో బాధపడే విద్యార్థినులకు మాత్రలు, సిరప్‌తో ఇంజెక్షన్ లు ఇచ్చామని డాక్టర్ ప్రతాప్ నాయక్ తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేర ప్రతి వారం వారం సంభందిత ఆశ్రమాల్లో గిరి పోషణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు ఆరోగ్య పరీక్షలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నిజాంగూడలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యురాలు పూజిత, హెచ్ఎస్ జలంధర్, గోకుల్ పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

నవతెలంగాణ-బోథ్

పాఠశాలలోని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం కంతేగావ్ గ్రామాన్ని సందర్శించి, అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య లోపం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీడీఓను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
6
మంగళవారం | సెప్టెంబర్ 24, 2024 | www.navatelangana.com

అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



అద్దె బస్సులో యాజమాన్యాలతో చర్చించి డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో డిపో మేనేజర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు మధుసూదన్, కార్యదర్శి షఫిక్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి డ్రైవర్లను డిపోలోకి అనుమతించొద్దని అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా డ్రైవర్లను తొలగించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. కేఎంపీఎల్ పేరుతో డ్రైవర్లను వేధించడం ఆపేసే విధంగా చూడాలన్నారు. వీటితో పాటు ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమ కార్యాచరణ ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అశోక్, భాస్కర్, నగేష్, రంజాన్, హైమత్, అఖిల్, నవీన్ పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల విభాగానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్‌లో మొదటి సారిగా సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి స్పందన లభించింది. గతంలో కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేసే వారు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్‌గా శ్రద్ధా శుక్లా నియామకం అయిన తర్వాత మొదటి సారిగా సోమవారం ఇక్కడే ప్రజా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశారు. ఇందులో 66 దరఖాస్తులు రాగా, వీటిని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పంపించారు. తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఫిర్యాదుల విభాగంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలపై స్పందిస్తూ అప్పటికప్పుడే అధికారులను పిలిపించి సూచనలు చేశారు. అదే విధంగా ఫోన్‌లో అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. పెండింగ్ అర్జీలుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ జితేందర్‌రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి...

గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయురాలు ఉండటంతో విద్యార్థులకు చదువు సక్రమంగా అందడం లేదని సర్దుబాటులో ఉపాధ్యాయులను నియమించాలని తాంసి మండలం పొన్నారి గ్రామస్తులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. గ్రామంలో పాఠశాలలో 80 మందికి పైగా విద్యార్థులు 1 నుంచి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారని మాజీ సర్పంచ్ అశోక్ తెలిపారు. ఒక్కరే ఉపాధ్యాయురాలు ఉండటంతో విద్య అందడం లేదన్నారు. ఎంఈఓకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉపాధ్యాయులను సర్దు బాటు చేయని పక్షంలో తమ పిల్లలను ప్రయివేట్‌కు పంపించే పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ చైర్మెన్ కవిత, తల్లిదండ్రులు రఘు, శంకర్, నరేష్, తిరుపతి, షాహిర్, సుమలత, అనిత, లావణ్య ఉన్నారు.

దివ్యాంగుల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి...

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ స్థలం గుర్తించి, దివ్యాంగుల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని హ్యాండిక్యాప్డ్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్ కోరారు. ఈ విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను ప్రజావాణి విభాగంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఆసరా పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఫైసల్, సాజిద్, ఖలీల్, అమీర్ ఉన్నారు.

27న బంజార సేవా సంఘ్ సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బంజార సమస్యలపై ఈనెల 27న జాతీయ బంజార సేవా సంఘ్ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ సమావేశంలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వివిధ డిమాండ్లపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా బంజార సేవా సంఘ్ జాతీయ అధ్యక్షుడు అమర్‌సింగ్ తిలావత్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, తాండ నాయక్, కారోబారిలు, సమాజ్ ముఖ్యులు, పంచులు, బంజార మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జెడ్పీ మాజీ చైర్మెన్, మాజీ జెడ్పీటీసీలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని బంజార, ఆయా సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బంజార కులస్తులు సురేష్ రాథోడ్ నాయక్, జాదవ్ పవన్ నాయక్, జాదవ్ సుభాష్, చౌహాన్ వినాయక్‌రావు, ఆడె సురేష్, జాదవ్ సుభాష్, మోహన్ సింగ్ నాయక్, శ్రావణ్ నాయక్, బొట్టు బాపురావు, హీరాలాల్ నాయక్, బిక్కు నాయక్ పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ, ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణ తెలిపారు. ఇందిరా ఫెలో షిప్ ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సోమవారం మావల మండల కేంద్రంలో ఫెలోషిప్ మెంబర్స్‌కి బూట్ క్యాంప్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ శక్తి అభియాన్‌లో భాగంగా ఉమెన్ ఎంప వరింగ్, ట్రాన్స్, ఫార్మింగ్ పాలిటిక్స్ అనే లక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ అనే ఒక సంస్థని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంస్థ లక్ష్యం గ్రామీణ, పట్టణ, నగరాల్లో ఉన్న అన్ని వర్గాల మహిళలను ఎంపిక చేసుకుని వారికి ఇందిరా ఫెలోషిప్ పేరు మీద ఆర్థిక సహకారం అందించడం, రాజకీయాల్లో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ఈ బూట్ క్యాంప్ సమావేశాల్లో మేధావులు, వ్యాపారవేత్తలు, డాక్టర్స్, సాంకేతిక నిపుణులు, సామాజిక, రాజకీయ నాయకులు, నేటి సమాజంలో ప్రత్యేకంగా భారత రాజకీయాల్లో మహిళల పాత్ర, వాళ్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు రాజకీయ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫెల్లోషిప్ తెలంగాణ కోఆర్డినేట్ శివలాల్ నేతికల్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, సీనియర్ నాయకురాలు నళినిరెడ్డి పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన వ్యక్తికి 8 నెలల జైలు

- రూ.2100 జరిమాన

నవతెలంగాణ-ఖానాపూర్

అకారణంగా దూషించి, కత్తెరతో పొడిచి తీవ్రంగా గాయపర్చిన ఖానాపూర్ పద్మావతినగర్‌కు చెందిన ఓ వ్యక్తికి 8నెలల జైలు శిక్ష, 2100 జరిమాన విధిస్తూ ఖానాపూర్ కోర్టు తీర్పునిచ్చింది. 2018 మార్చి 25న రాత్రి 9 గంటల సమయంలో పద్మావతినగర్‌కు చెందిన ఎగుర్ల సందీప్ అనే వ్యక్తి తన ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా ఇంటికి ఎదురుగా నివాసమంటున్న బొంగోని రాము, లక్ష్మణ్‌లు, సందీప్‌ని దూషించారు. దీంతో ఇరువురి మధ్య మాట పెరిగి పెద్ద గొడవకు దారితీసింది. సందీప్‌ను నేలపై పడేసి పొట్టపైనా, రెండు చేతులపైనా కత్తెరతో పొడిచారు. రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న బాధితుడు గట్టిగా అరుపులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి బాధితున్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితున్ని తల్లి ఎగుర్ల కొమురక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వినయ్ కుమార్ కేసు నమోదు చేయగా, ప్రసాద్ ఎస్సై నేరస్తుని అరెస్టు చేసి, పరిశోధన చేసిన చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవేందర్ గ 10 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, సాక్షులు చెప్పిన సాక్ష్యం కోర్టులో రుజువు కావడంతో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జితిన్ కుమార్ సోమవారం నేరస్తుడు అయినటువంటి బొంగోని రాముకు ఎనిమిది నెలల జైలు శిక్షతో పాటు 2100 జరిమానాను విధించినట్లు తీర్పు వెల్లడించారు. నేరస్తునికి శిక్ష పడటంలో కృషి చేసిన ఇప్పటి ఎస్సైలు కె.వినయ్ కుమార్, జి ప్రసాద్, ప్రస్తుత ఎస్సై రాహుల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ మనీరామ్ పోలీస్ సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించినారు.

గురుకుల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అన్ని రకాల గురుకులల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావు డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్, గురుకుల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న పోరాటంలో భాగంగా రెండవ దశలో సంఘం నాయకులతో కలిసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల యాజమాన్యాలలో ఒకే రకమైన సమయసారిని పాటించాలన్నారు. పెరిగిన రేట్లకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. అన్ని యాజమాన్యంలో పనిచేస్తున్న గెస్ట్, పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 12 నెలల వేతనం చెల్లించాలన్నారు. అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. 317జీఓతో స్థానికత కోల్పోయిన వారిని తిరిగి వారి జోన్లకు పంపించాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకుల కళాశాలలో లైబ్రేరియన్ పోస్టులను జూనియర్ లెక్చరర్ స్థాయికి అప్‌డేట్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఒకవేళ స్పందించని పక్షంలో ఈనెల 28న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు హేమంత్ షిండే, రమేష్, కోట తిరుపతి, గణేష్, వేణుగోపాల్, సత్యనారాయణ, సుధాకర్, కృష్ణాచారి, దేవాజీ, గోపాలకృష్ణ, రాజన్న, రాజేశ్వర్, మారుతి పాల్గొన్నారు.

నిరంతర నీటి సరఫరాకు కృషి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రతి ఇంటికి నిరంతర నీటి సరఫరా కోసం సహాయకులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ అధ్యక్షతన మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఇంటికి నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలన్నారు. లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో రిపేర్‌లో ఉన్న చేతి పంపులను త్వరితగతిన మరమ్మతులు చేయాలన్నారు. మోటార్లను స్థానికంగా మరమ్మతులు చేసి వేగంగా బిగించాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ వెంకటపతి, డీఈ రాకేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి : నిరంతరం మంచి నీటిని అందించేల కృషి చేయాలని ఎంపీఓ జావిద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన మంచినీటి సహాయకులకు నీటి నాణ్యత, చేతిపంపుల మరమ్మత్తులు, మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మత్తులు, మోటార్ల రిపేర్‌లపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.



కులగణన మార్చ్ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాదులోని సుందరయ్య పార్క్ నుంచి ఇందిరా పార్క్ వరకు ఈనెల 25న జరిగే కులగణన మార్చ్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు రమేష్ రూప్నర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు నెలల్లో రాష్ట్రంలో బీసీ గణన చేపట్టి రిజర్వేషన్లు నిర్ధారించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పును గౌరవించి సమగ్ర కుల గణన చేపట్టడానికి రోడ్ మ్యాప్ ప్రకటించి కులగణన మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈనెల 25న చేపట్టే కులగణన మార్చ్‌కు బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, ప్రధాన కార్యదర్శి జక్కన్న, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డల శంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహుకుమార్, మండల అధ్యక్షుడు బల్దారపు మధుకర్, వైద్య సంతోష్ పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని వావుదాం గిరిజన పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ వెంకటేష్ ధోత్రేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఐదో తరగతి వరకు 50 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని వారి కోసం నూతన భవనం నిర్మించాలని కోరినట్లు వివరించారు. స్పందించిన కలెక్టర్ సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించి భవన నిర్మాణం పూర్తయిలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికనంద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటరే భీంరావ్ పాల్గొన్నారు.



డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాధవేణి మల్లేష్, నాయకులు వైరగడ ప్రతాప్ పాల్గొన్నారు.

రేపు హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో సీనియర్ పురుషులతో పాటు మహిళల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక పోటీలను ఈనెల 25న నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కనపర్తి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని, ఇతర వివరాలకు 9866395859, 9550909870 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు

పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ఇందిరానగర్‌లో సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో కాలనీలో పరిసరాల పరిశుభ్రతపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ ప్రిన్సిపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం మహేష్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, కార్యదర్శి జక్కన్న, పార్టీ నాయకులు వెంకటేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలి

నవతెలంగాణ-రెబ్బెన

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకే కేటాయించాలని, సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బ్లాక్ డేలో నిరసన తెలిపారు. నాలుగు లేబర్ కోడుల ప్రతులను సింగరేణి ఏరియా గోలేటిలోని సీహెచ్‌పీలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు, కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను సవరణల పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారు చేసి, కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం(బీజేపీ) బానిసలుగా తయారు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు నారాయణ, అలీ, గురుప్రసాద్, అజయ్, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు స్కీములు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

భవన నిర్మాణ కార్మిక సంఘంతో పాటు ఇతర వెల్ఫేర్ బోర్డు స్కీములు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించద్దని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన ధర్నాలో జిల్లా సంఘం నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్డు అడ్వైజరీ కంపెనీ కార్మిక సంఘాలతో నియమించాలన్నారు. బోర్డులో ఉన్న నిధులతో పాటు బోర్డును కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు అశోక్, కమలాకర్, ధర్మయి రవి, పోల్కర్ రామచందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ గ్రాండ్ నిధులపై ఫిర్యాదు

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని టీడబ్ల్యూపీఎస్ పాఠశాలలోని స్కూలు గ్రాంట్లు నిధులు దారిమళ్లాయని విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం సోమిని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం భిక్షమయ్య డిప్యూటీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయులకు తెలియకుండా ఎంఈఓ పూర్తి అధికారం నడిపిస్తున్నారని, స్కూల్ గ్రాండ్లను పక్కదారి పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బారెగూడ, కుంటనమాలపెల్లి, సోమిని టీడబ్ల్యూ పీఎస్ పాఠశాల స్కూల్ గ్రాంట్ నిధులు ఎలాంటి వస్తువులు కొనకుండానే ఆడిట్ పూర్తి చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్కూల్ గ్రాండ్ నిధులపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శిశుమందిర్‌లో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్‌లో విద్యార్థులకు సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో భాగంగా మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ హాజరై అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. రానున్న 15 రోజుల పాటు వివిధ రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కొట్నాక విజయ్, వేణుగోపాల్, గడ్డల కరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, ట్రస్మ అధ్యక్షుడు దేవభూషణం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీకి కొండ లక్ష్మణ్ పేరు పెట్టాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రాల్లోని మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ డిమాండ్ చేశారు. ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమం చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆయన జిల్లాకు చెందినవాడు కావడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలకు ఆయన పేరు పెట్టాలన్నారు. రానున్న బాపూజీ జయంతి రోజున ప్రకటించేలా మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు ఏకొంకర్ సంజయ్, పెర్క సాయి పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ల గుర్తింపు కార్డుకు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండాలు గుర్తింపు కార్డు, ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ట్రాన్స్ జెండర్లకు జీవనోపాధి క్రింద వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని స్థిరమైన ఆదాయాన్ని పొంది సాధారణ జీవనాన్ని గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 24 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డు, ట్రాన్స్ జెండర్ ధృవపత్రం అందజేయడం జరిగిందని, వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికుమార్‌ను సంప్రదించాలని తెలిపారు.